# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 28 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 263 | పేజీలు 07 | వెల : 6/-


## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లా, బాసాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోలు హతమయ్యారు. మృతుల్లో ఒక మహిళా నేత కూడా ఉన్నట్లు బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. సుందర్‌రాజ్ తెలిపారు. ఇటీవల ఇదే ప్రాంతంలో మావోలు ముగ్గురు స్థానికులను హతమార్చడంతో భద్రతా బలగాలు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నాయి. హతమైన నక్సలైట్ల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సంఘటనా స్థలాన్ని ఎస్‌పి జితేంద్ర కుమార్ యాదవ్, కోబ్రా సిఆర్‌పిఎఫ్ అధికారులు పరిశీలించారు. కోబ్రా 210,205 సిఆర్‌పిఎఫ్ 229 బెటాలియన్, ఆర్‌జి జవాన్లు, భద్రతా దళాల ఈ బృందంలో ఉన్నారు. బాసాగూడ పోలీస్ స్టేషన్ పరిధి, బీజాపూర్ సుక్మా సరిహద్దు ప్రాంతంలోని చీపుర్‌భట్టి ప్రాంతంలో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య భారీ కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి. బీజాపూర్ జిల్లాలోని పిడియా అటవీ ప్రాంతంలో ముగ్గురు నక్సలైట్లు మరణించగా అంతకుముందు చోటేతుంగాలిలో కూడా నలుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. సంఘటన స్థలంలో పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రి, ఆయుధాలు లభ్యమయ్యాయి. ఇదిలా ఉండగా సరిహద్దు రాష్ట్రాలు, మన్యం ప్రాంతంలో వరుసగా చోటు చేసుకుంటున్న సంఘటనలతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ ఘటన చోటుచేసుకుంటుందో అని బిక్కుబిక్కుమంటున్నారు. బాంబుల మోతలు, కాల్పుల శబ్ధాలు వినపడితే ఉలిక్కి పడుతున్నారు.

# 14 మందితో కాంగ్రెస్ 8వ జాబితా

- తెలంగాణలో నాలుగు స్థానాలకు ఖరారు
- ఆదిలాబాద్ (ఎస్టీ)- సుగుణకుమారి, నిజామాబాద్ - టి.జీవన్‌రెడ్డి, మెదక్- నీలం మధు, భువనగిరి- చామల కిరణ్‌కుమార్ రెడ్డి
- మిగిలిన నాలుగు స్థానాలపై 31న నిర్ణయం




న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎనిమిదో జాబితాలో 14 మంది ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసింది. తెలంగాణాలో ఎనిమిది సీట్లు పెండింగ్‌లో ఉండగా నాలుగింటికి హైకమాండ్ ఓకే చెప్పింది. మిగి లిన నాలుగు స్థానాల అభ్యర్థులను గురువారం ప్రకటించే అవకాశాలు న్నాయి. బుధవారం నాడిక్కడ ఏఐసీసీ కార్యాలయంలో మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశం జరిగింది. సమావేశంలో తెలంగాణ, జార[illegible]ండ్, ఉత్తరప్రదేశ్, గోవా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరిగింది. ఈ సమా వేశంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖరారుపై చర్చించారు. మొత్తం 17 లోక్‌సభ స్థానాలకు గానూ మొదటి రెండు జాబితాల్లో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. కేవలం 15 నిమిషాల్లోనే తెలంగాణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఎనిమిది స్థానాలపై ఈ సమావేశంలో చర్చించి నాలుగింటిని ఖరారు చేశారు. జాబితా ఆధారంగా సామాజిక సమతుల్యం, గెలుపోటము లు, సర్వేలు, స్థానిక నేతల అభిప్రాయాలపై సవివరంగా ఆరా తీశారు. నాలుగు స్థానాలపై ఏకాభిప్రాయం రాగా, నాలుగు స్థానాలపై నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వచ్చినట్లు తెలిసింది. కొన్ని స్థానాలకు సంబంధించి ఇన్‌చార్జ్ దీపా మున్షి, సీఎం రేవంత్ రెడ్డి ఒకరి పేరు ప్రస్తావించగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు మరొకరి పేరును తెరపైకి తెచ్చినట్లు తెలిసింది. దీంతో ఎవరి వర్గానికి వారు మద్దతుగా నిలవడంతో నాలుగు స్థానాలపై నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిసింది. ఈ నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు ఈనెల 31న మరోసారి భేటీ కావాలని నిర్ణయానికి వచ్చింది.

### ఖర్గే, సోనియాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ!

సీఈసీ భేటీ అనంతరం రాష్ట్ర నేతలతో అధిష్టాన పెద్దలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సమావేశంలో భిన్నాభిప్రాయాలు రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో విడివిడిగా చర్చించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గోవా, జారండ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ కు సంబంధిం చిన అభ్యర్థుల ఎంపికపై బుధవారం సీఈసీ భేటీ జరిగింది. అయితే ఆ రాష్ట్రాలకు సంబంధించిన సమావేశాలు పూర్తికాగానే ఆ రాష్ట్ర నేతలు ఏఐసీసీ నుంచి వెళ్లిపోయారు. కానీ తెలంగాణకు సంబంధించిన నేతలు మాత్ర మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీతో సమావేశం అయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో అధిష్టానం నేతల్ని బుజ్జగించినట్లు తెలిసింది. అయితే తొలుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీటింగ్ నుంచి బయటకు రాగామీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. కాసేపటికి బయటకు వచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా సంబంధిత నేతలు మాత్రమే మాట్లాడుతారంటూ వెళ్లిపోయారు. ఇక ఏఐసీసీ కార్యాలయం నుంచి సోనియా గాంధీ వెళ్లిన తర్వాత కూడా సీఎం రేవంత్ అక్కడే ఉన్నారు. కాసేపు ఆగి పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేతో సీఎం మంతనాలు జరిపారు. చివరిగా రాత్రి 8:20 కి ఏఐసీసీ నుంచి నేరుగా ఢిల్లీ ఎయిర్ పోర్ట్ బయలు దేరి, అక్కడ నుంచి హైదరాబాద్ పయనమయ్యారు

## కేసీఆర్, కేటీఆర్ జైలుకెళ్లాల్సిందే



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకెళ్లాల్సిందేనని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఆయన మీడి యాతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో సిట్ వేసి లోతైన దర్యాప్తు జరపాలని ఆయన కోరారు.

## రెండంకెల సీట్లతో సత్తా చాటుతాం

- ప్రజలు మరోసారి మోదీ పాలన కోరుకుంటున్నారు : కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో మెజార్టీ ఎంపీ సీట్లను బీజేపీ గెలుచుకుంటుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సహా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇప్పటికే రాష్ట్ర బీజేపీ కార్యక్రమాల్లో పాల్గొన్నారని, వారి పర్యటనలతో ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. బుధవారం ఆయన సికింద్రాబాద్ పార్ల మెంట్ పరిధిలోని సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట, పాన్‌బజార్, రాణిగంజ్, ప్యాట్నీ, కళాసీ గూడ, ఓల్డ్ బోయిగూడ, నాలాబజార్, మోండా మార్కెట్ బస్తీల్లో పర్యటించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో డబుల్ డిజిట్ సీట్లను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ప్రచార కా ర్యక్రమం ప్రారంభమైందని, తెలంగాణ లో నిర్వహించిన ఐదు బీజేపీ కార్యక్రమాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లింగ్ బూత్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని కేడర్‌కు దిశా నిర్దేశం చేశారని చెప్పారు. భారీ బహిరంగ సభలే కాకుండా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి మాట్లాడాలని నిర్ణయించామ ని వెల్లడించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మోదీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

## రేవంత్ ఓ లీకు వీరుడు

- ఆయనకు పాలన చేత కావటం లేదు
- మాది పదేండ్ల నిజం- కాంగ్రెస్‌ది వంద రోజుల అబద్ధం
- హస్తానికి ఓటేస్తే కమలానికే లాభం : మల్కాజిగిరి
- లోక్‌సభ సమీక్షలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో ఆరు గ్యారెంటీలు పక్కకుపోయి, ఆరు గారడీలు షురూ అయ్యాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పాలన చేతగాకపోవటంతో సీఎం లీకుల మీద ఆధారపడుతున్నారని ఎద్దేవా చేశారు. 'రేవంత్ ఓ లీకు వీరుడు' అంటూ అభివర్ణించారు. బీఆర్‌ఎస్ పాలన అనేది పదేండ్ల నిజమైతే.. కాంగ్రెస్ ఏలుబడి వంద రోజుల అబద్ధమంటూ ఆయన వ్యాఖ్యానించారు. లోక్ సభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేస్తే, అది అంతిమంగా కమలం పార్టీకే లబ్ది చేకూరుస్తుందని హెచ్చరించారు. 'రానున్న ఎంపీ ఎన్నికలు పదేండ్ల నిజానికి, వంద రోజుల అబద్దానికి, పదేండ్ల బీజేపీ విషపు పాలనకు మధ్య జరుగుతున్న పోటీ, అందువల్ల జాగ్రత్తగా ఆచి, తూచి ఓటేయండి' అంటూ కేటీఆర్ ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఆ ఎంపీ స్థానం పరిధిలోని ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అయితే అక్కడి నుంచి టిక్కెట్ ఆశించి భంగపడ్డ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాత్రం డుమ్మా కొట్టారు. సమీక్ష సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ స్థానం నుంచి పోటీకి దిగాలంటూ తాను ముఖ్య మంత్రి రేవంత్‌కు సవాల్ విసిరితే ఆయన ఇంత వరకూ స్పందించ లేదని ఎద్దేవా చేశారు. అక్కడ పోటీ చేస్తే ఓడిపోతాననే భయం రేవంత్‌కు పట్టుకుందని వ్యాఖ్యాని ంచారు. మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్‌కు తిరుగులేదన్న విషయం సీఎంకు తెలుసునని, అందుకే ఆయన తన సవాల్‌పైన స్పందించటం లేదన్నారు. సచివాలయంలో లంకెలు బిందెలున్నాయంటూ గతంలో రేవంత్ మాట్లాడారనీ, వాటి సంగతేమోగానీ ఇప్పుడు హైదరాబాద్‌లో నీరు దొరక్క ఖాళీ బిందెలు దర్శనమిస్తున్నాయని తెలిపారు. మాట్లాడితే రాష్ట్రాన్ని గుజరాత్ మోడల్‌గా తీర్చిదిద్దుతానంటూ ముఖ్యమంత్రి అంటున్నారనీ, గుజరాత్ మోడల్ అంటే గోద్రా హింసా? పేదలపైకి బుల్డోజర్లు తీసుకొస్తారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లటం ఖాయమని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్‌కు చెందిన 30, 40 మంది ఎమ్మెల్యేలతో ఆయన ప్లేటు ఫిరాయించటం ఖాయమని అన్నారు. ఈ అంశంపై సీఎం ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. దేశంలో ఆయన తిరగని పార్టీ అంటూ లేదని ఎద్దేవా చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయటాన్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారనీ, అది అన్యాయమంటూ ఖండించారని గుర్తు చేశారు. కానీ అదే కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేస్తే మాత్రం రేవంత్ స్పందించటం లేదని వాపోయారు. స్కాములు, స్కీములు, ట్యాపింగ్‌ల పేరుతో ఎందుకు డ్రామా లాడుతు న్నాంటూ సీఎంను ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం సంక్షోభంలో చిక్కుకున్నా, కరువు కోరలు చాస్తున్నా ప్రభుత్వానికి పట్టటం లేదని కేటీఆర్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

### గజ్వేల్‌లో ఓడి..మల్కాజిగిరికి ఈటలపై సెటైర్లు

సమీక్ష సందర్భంగా మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై కేటీఆర్ సెటైర్లు విసిరారు. అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌లో ఓడిన ఆయన ఇప్పుడు మల్కాజి గిరికి వచ్చారంటూ ఎద్దేవా చేశారు. గతంలో హుజూ రాబాద్ ఉప ఎన్నికలో ఆయన సెంటిమెంటుతోనే గెలిచారని అన్నారు. మల్కాజిగిరికి బీజేపీ, ప్రధాని మోడీ ఏం చేశారంటూ ప్రశ్నించారు. మిగతా 7లో..

## ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను నిర్ణయిద్దాం



**భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బోడ అనిల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నగర 15వ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ హాజరై మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నగర కమిటీగా గత రెండు సంవత్సరాల కాలంలో చేసిన ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను ఈ మహాసభ వేదికగా నిర్ణయించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ మహాసభ వేదికగా విద్యారంగాన్ని అశాస్త్రీయ ఆలోచనలవ వైపు తీసుకెళ్లే విధంగా ఉన్న నూతన జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలని తీర్మానం చేశారు. అయితే నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజామాబాద్ నగర కేంద్రంగా వివిధ హాస్టల్ సంక్షేమ హాస్టల్, స్కూళ్లు, కాలేజీల నుంచి 50 మంది ప్రతినిధులతో ఈ మహాసభ నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలుకొనసాగిస్తూనే నిజామాబాద్ నగరంలో ఉన్న ప్రభుత్వ విద్యారంగా సమస్యలు పరిష్కారం కోసం మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పోషమైన మహేష్, అధ్యక్షుడు విశాల్, ఆఫీస్ బేరర్స్ వేణు, గణేష్, సందీప్, నగర నాయకులు అన్వేష్, కార్తీక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

**ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటును వినియోగించుకోవాలి**

**నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్**

**ఉత్సాహంగా సాగిన 5కే రన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కే రన్ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి 5కే రన్ ను ప్రారంభించారు. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కే రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. 5కే రన్ విజయవంతానికి ముందస్తుగానే విస్తృత స్థాయిలో చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇచ్చాయి. పాత కలెక్టరేట్ నుంచి చేపట్టిన ఈ 5కే రన్ ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్ జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే




నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల మీదుగా తిరిగి ఓల్డ్ కలెక్టరేట్ మైదానం వరకు పరుగు నిర్వహించారు. నోడల్ అధికారి నేతృత్వంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ 5కే రన్ విజయవంతం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు. పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం కల్పిస్తున్న అవకాశాన్ని యువత వినియోగించు కోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 5కే రన్ లో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శంకర్, స్వీప్ నోడల్ అధికారి సురేష్ కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న, ఎన్వైకే కోఆర్డినేటర్ బీ. శైలీ, మున్సిపల్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీకాల నిర్వహణ ఆకస్మిక తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల ముల్లంగి, గంగారమంద, గద్ వాల్ గ్రామాలలో, పశువైద్యాడాక్టర్లు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, మరియు ఉమామసాహెర్ పశువులకు ఉచిత గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని, జిల్లాపశువైద్య మరియు పశువర్ధకశాఖ అధికారి డాక్టర్ జగన్నాథ చారి, ముల్లంగి గ్రామంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఆకస్మితంగా వచ్చి తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఆయన పాడిరైతులకు పాల దిగుబడి, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో పశువైద్య సిబ్బంది టి వినిత విఎల్ఓ,కె గంగమణి జె వి ఓ, హమ్మద్ పాషా వి ఎ,శ్రీనివాస్, గంగాధర్, లక్ష్మి,పుష్ప, మహేశ్వరీ,గోపాల మిత్ర బేగ్,సుదీర్ పాల్గొన్నారు.

## చేపల దొంగలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పట్టణంలోని చెరువులలో గంగపుత్రులు పెంచుతున్న చేపలను దొంగతనం చేస్తున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ వీరయ్య కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని పాండుచెరువు, చెక్కి చెరువులలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చేప పిల్లలను వదిలి చేపల పెరుగుదల కోసం గుర్రపు డెక్కను తొలగిస్తూ అష్ట కష్టాలు పడుతూ వాటిని పెంచుతున్నామని, గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనంగా చేపలు పట్టుకెళుతున్నారని గంగపుత్రులు వాపోయారు. చేపలు దొంగతనం జరగడంతో తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంఘ సభ్యులం కలిసి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని చెరువుల దగ్గర కాపలాదారులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్,పట్టణ అధ్యక్షుడు కోట అబ్బయ్య, ప్రతినిధులు భూమయ్య,సాయిలు,గంగాధర్, సుల్తాన్ సాయిలు,శంకర్ సాయిలు, పోశెట్టి, లస్మయ్యా,బాలయ్య,గంగ పుత్రులు ఉన్నారు.

## అధికారం పోయిందని కేటీఆర్ అనాలోచితంగా మాట్లాడుతున్నారు

**పదేళ్లుగా మాట్లాడుతున్న ఈ తంతు ఆనవాయితీగానే కొనసాగిస్తున్నారు**

**అసత్య ఆరోపణలు ప్రజలు గ్రహిస్తున్నారు**

**బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పక్కన పెట్టిన విషయాన్ని మర్చిపోయి వ్యవహరిస్తున్నారు**

**అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సహించేది లేదు**

**రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందన్**

**అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ పై ఎఫ్ ఐ ఆర్ బుక్ చేయాలని ఫిర్యాదు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేసిన బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీపీసీసి ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ఒకటవ టౌన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందన్ మాట్లాడుతూ ఇటీవల తాజాగా బి.ఆర్.ఎస్. భవన్ హైదరాబాద్ లో జరిగిన సికింద్రబాద్ లోక్ సభ నియోజకవర్గ సమావేశంలో బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు మాట్లాడుతూ మున్సిపల్ శాఖను తన వద్దనే ఉంచుకున్న సి.ఎం. రేవంత్ రెడ్డి మూడు నెలలుగా డబ్బులు ఇస్తేనే బిల్డింగ్లకు అనుమతులు మంజూరు చేస్తున్నారని, అలా వసులు చేసిన రూ.2,500 కోట్లను డిల్లీకి పంపించారని, ఓవైపు ఇసుక దందా, రైస్ మిల్లర్లను మరోవైపు బిల్డర్లు రియాల్టర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని, కత్తెర పెట్టుకొని జేబు దొంగలా తిరుగుతున్నారు అంటూ అభూతకల్పనలతో కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అప్రతిష్టపాలు చేయాలనే దురుద్దేశ్యంతో ఇలా లేనివి ఉన్నట్లు బహిరంగముగా ఆరోపించడము, రైస్ మిల్లర్లు, ఇసుక దందా, బిల్డర్లను, రియాల్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు ఊహాజనితమైన విధంగా బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారమైన ఆరోపణలు చేయడం రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చాలా ప్రమాదకరం అని, కాబట్టి కె.టి.రామారావును విచారణ నిమిత్తమై వెంటనే అరెస్టు చేసి పై విషయాలను రుజువు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తప్పుడు ఆరోపణలు చేసిన అతని పై చట్టపరంగా తగిన కఠిన చర్యలు తీసుకొనగలరని తహెర్ బిన్ హందన్ డిమాండ్ చేశారు.

## ఏప్రిల్ 3న "భారత రాజ్యాంగానికి ప్రమాద గంటికలు" అంశంపై సెమినార్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 3న నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో " రాజ్యాంగానికి ప్రమాద గంటికలు" అనే అంశంపై సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి కన్వీనర్ డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అన్నారు. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్, అతిథులుగా పద్మజాషా, ఎండి అబ్బాస్, నర్రా రామారావు తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ప్రశ్నించే వారిపై, హక్కుల కోసం ఉద్యమిస్తున్న వారిపైన ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని, రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చేందుకు కుట్రలు సాగుతున్నాయని, ప్రతి ఒక్కరూ దీనిని వ్యతిరేకించాలని, ప్రజలను చైతన్యం చేయడంలో భాగంగా ఈ సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మల్లు స్వరాజ్యం ట్రస్ట్ కార్యదర్శి రామ్మోహన్రావు, షేక్ హుస్సేన్, ఈవిల్ నారాయణ, ప్రసాద్ రావు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు తీసుకోవాలి ఆరోగ్యంగా ఉండాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తల్లి, బిడ్డల ఆరోగ్య సంక్షేమం కోసం గర్భవతులు తప్పనిసరిగా చిరు ధాన్యాలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధిక సూచించారు. బుధవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల గాంధీనగర్ సెంటర్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధిక మాట్లాడారు. రక్తహీనతతో భాధపడుతున్న గర్భవతులు ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రంలో తమ పేర్లు నమోదు చేసుకుని, అంగన్వాడీ కేంద్రంలోనే ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి తల్లులు వారి ఇండ్లలో పెరటి తోట పెంచుకోవాలని తెలిపారు. ప్రీస్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, విక్టోరియా రాణి, శేషమ్మ, పుష్ప, శ్యామల, హాజీరా, అర్చన, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎకరాకు 25వేల నష్టపరిహారం అందించాలి : శివసాయి పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పంట నష్టం వాటిలిన రైతులకు నష్టపరిహారం కింద ఎకరా చొప్పున 25వేల రూపాయలను అందించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివ సాయి పటేల్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సాలురా మండలం కుమ్మన్ పల్లి, కొప్పర్తి క్యాంప్ గ్రామల శివారులో రైతు రాంబాబుకు చెందిన నేలనురిగిన మొక్కజొన్న పంటను బుధవారం పరిశీలించి రైతులను పరామర్శించారు. గ్రామ శివారులో దాదాపు 100ఎకరాలలో పంట నష్టం వాటిలిందని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు నామమాత్రపు సర్వేలు చేసి రైతులను నష్టాల ఊబిలోకి దించకుండా పారదర్శకంగా సర్వే చేసి నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సుదర్శన్ పటేల్, శ్రీనివాసరావు,గంగాధర్,రైతులు శ్రీనివాస్ రెడ్డి,కిష్టా గౌడ్,రాజు,సాయి,సిరిగిరి రాజు, తదితరులు ఉన్నారు.

## మొవ్వ నాగేశ్వరరావు శ్రద్ధాంజలి ఘటించిన రిటైర్డ్ పెన్షనర్స్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రిటైర్డ్ ఉద్యోగి తాను చనిపోయేంత వరకు వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు తోడునీడగా నిలిచి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన మువ్వా నాగేశ్వరావుకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా పక్షాన శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, కార్యదర్శి ప్రసాద్ రావు, ఈవీఎల్ నారాయణ, తదితరులు వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## సామాజిక శాస్త్రం స్టడీ చైర్మన్‌గా వీరభద్రం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండల పరిధిలోని తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం సామాజిక శాస్త్రం స్టడీ చైర్మన్ గా వీరభద్రం నియమితు లయ్యారు. ఈ మేరకు ఆయనకు దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్, నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ. సామాజిక అంశాల పై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పిస్తానని తెలిపారు. తమపై నమ్మకంతో నియమించిన ఉన్నంత అధికారులకు ఎంతో రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
28-03-2024



# మరణంలోనూ సమాజహితం కోరిన మొవ్వ నాగేశ్వరరావు

**పార్థివ దేహాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగింత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజం కోసం ఎంతో పోరాటం చేసిన నాయకుడు మొవ్వ నాగేశ్వరరావు ఆయన మరణానంతరం తన పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాల కు అప్పగించి మరణం లోను సమాజాహితం కోరుకున్న మహానుభావుడని పలువురు కొనియాడారు.జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మొవ్వ నాగేశ్వరరావు పార్థివ దేహాన్ని కొత్తపల్లి గ్రామం నుండి సందర్శనార్థం నగరంలో కోట గల్లి లోని సిపిఐ (యం -యల్) న్యూడెమోక్రసీ కార్యాలయం నీలం రామచంద్రయ్య భవన్ లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ఉంచారు. జెసిఎస్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ.. మొవ్వ నాగేశ్వరరావు తాను మరణించినా తన దేహం సమాజానికి ఉపయోగపడాలి అనుకున్నాడని,అసమానతలు లేని సమాజం కోసం చివరి వరకు తన కర్తవ్యాన్ని కొనసాగించాడని అన్నారు.మానవత విలువలు కలిగి అందరితో కలిసి మెలిసి ఉన్నాడని, దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానాలను తీవ్రమవుతున్న దశలో ప్రజలందరి హక్కుల మీద, రాజ్యాంగం పైన, పార్లమెంటరీ వ్యవస్థల మీద దాడి సాగిస్తుందన్నారు. ఇటువంటి సందర్భంలో పౌరహక్కుల ఉద్యమంలో జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్న మొవ్వ నాగేశ్వరరావును కోల్పోవడం సంఘానికి విప్లవోద్యమానికి లోటని, ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవడానికి న్యూడెమోక్రసీ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం గొర్రెపాటి మాధవరావు మాట్లాడుతూ మెడికల్ విద్యార్థుల ప్రయోగ పాఠాల కోసం జిల్లాలో ఒక ఉద్యమంలా మృతదేహాలను అందిస్తున్నామని, ప్రజలు డొనేట్ చేసే విషయంలో శాస్త్రీయ అవగాహనతో చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ నాయకులు వేణుగోపాల్, హన్మండ్లు, శంకర్ తదితరులు మాట్లాడినారు. అనంతరం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఆయన పార్తివధ్యాన్ని అప్పగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, వామపక్ష పార్టీల నాయకులు, హక్కుల రంగం నాయకులు నివాళులర్పించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వం మెడికల్ కళాశాలకు అప్పగించారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నారాయణ విద్యార్థి తన్విష్ కు చోటు

**అభినందించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించిన నారాయణ స్కూల్ విద్యార్థి తన్విష్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. నారాయణ స్కూల్ లో ఒకటవ తరగతి చదువుతున్న తన్విష్ భారతదేశంలోని 28 రాష్ట్రాల రాజధానుల పేర్లను, ఖండాలను, వర్ణమాలను, జాతీయ చిహ్నాలను కంఠస్థంగా చెప్పడమే కాకుండా గాయత్రి మంత్రం, గణితంలో ఎక్కాలను అనర్గళంగా చదవగలడు. దీంతో తన అద్భుత ప్రతిభకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించి ఘనతను చాటాడు. తమ పిల్లలను చదువుతోపాటు ప్రత్యేక అంశాలపై మేథో శక్తిని పెంపొందించడంలో వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులతో పాటు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ఇలాంటి ప్రతిభా నైపుణ్యతలను వెలికి తీసేందుకు తరచు నిర్వహించే చిన్న పోటీ కార్యక్రమాలు తొలి వేదికగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును అవార్డు గ్రహీత తన్విష్ కు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల రాష్ట్ర జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ జ్యోతి, అవార్డు గ్రహీత తల్లిదండ్రులు వెంకటేష్, సుష్మారాణి పాల్గొన్నారు.

## ఎడపల్లి సహకార సంఘంలో కొనసాగిన మహాజన సభ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






రైతులందరు వరిధాన్యాన్ని సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎడపల్లి సింగిల్ విండో చైర్మన్ పోల మల్కారెడ్డి అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ పోల మల్కరెడ్డి అధ్యక్షతన బుధవారం మహాజనసభను నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలో వరి కోతలు ప్రారంభ మైనందున ప్రభుత్వపరంగా త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మహాజనసభలో తీర్మానించారు.ఈసందర్భంగా సింగిల్ విండో కార్యదర్శి రాజారాం సింగిల్ విండోకు సంబంధించిన లావాదేవీలను రైతులకు వివరించారు. గత 2022-23 సీజన్లో ధాన్యం కొనుగోలు ద్వారా ప్రభుత్వం నుండి 19లక్షల 21వేల 439రూపాయల కమిషన్ డబ్బులు సొసైటీకి రావాల్సి వుంటుందని, సొసైటీ వ్యాపారం ద్వారా 31లక్షల99వేల 379 రూపాయల లాభం వచ్చిందని ఆయన వివరించారు.ఈ మేరకు తమ వరి ధాన్యాన్ని ఎడపల్లి సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించాలని రైతులను కోరారు.ఈకార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, సొసైటీ ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్లు ప్రవీణ్, కమలాకర్ రెడ్డి, రాములు, కే లక్ష్మి, కొప్పుల రాములు, సుమన్, చేపూరి నగేష్ గౌడ్, పరుశురాం గౌడ్ లతో పాటు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పోచారం భాస్కర్ రెడ్డికి సన్మానం చేసిన బోర్లం నాయకులు కార్యకర్తలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

మాజీ ముఖ్యమంత్రి, బారాస పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశం తో పోచారం భాస్కర్ రెడ్డి ని బారాస పార్టీ బాన్స్ వాడ నియోజకవర్గ ఇంచార్జి గా నియమించిన మాజీ మంత్రివర్యులు, మాజీ స్పీకర్, బాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపి ఇంచార్జ్ గా ఎన్నికైన సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి కి ఘనంగా సన్మానం చేసిన బాన్స్ వాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రే నర్సింలు బాన్స్ వాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మండల బారాస ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, బోర్లం బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బోర్లం రెడ్డి సంక్షేమ సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వా రెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్, మండల బి ఆర్ ఎస్ కోశాధి కారి మన్నె చిన్న సాయిలు, మాజీ వార్డ్ మెంబర్ పూజం జీవన్, బోర్లం బి ఆర్ ఎస్ నాయకులు డాక్టర్ సాయిలు, కాపర్తి భరత్, జోగోళ్ళ మోహన్,సయ్యద్ మెహరాజ్ , పాల్గొన్నారు.

## ఉత్తునూర్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూరు గ్రామ కాంగ్రెస్ కమిటీని బుధవారం మండల అధ్యక్షులు జూకంటి సంగారెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి, యూత్ ప్రెసిడెంట్ అన్వేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంగారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. జైరాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కారును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొత్త, పాత అని తేడా లేకుండా అందరిని కలుపుకొని పోయి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నారు. అధ్యక్షులుగా అరిగే గణేష్, ఉపాధ్యక్షులు జి. పోషయ్య , డి. రాములు యూత్ అధ్యక్షులుగా ఎస్. గంగాధర్, ఉపాధ్యక్షులుగా జి. లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వి. సాయిలు, కార్యదర్శి జి. గంగారం, కోశాధికారి కే. గంగారం, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అమీర్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఆర్ సహేందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పొలాలకు ట్యాంకర్లతో నీరందిస్తున్న రాచకొండ రైతులు

**పరిశీలించిన బిజెపి మండల అధ్యక్షుడు సుర్విరాజు గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు జరిగితే వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు మేలు జరిగేదని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సుర్విరాజు గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కడీల బాయి తండాలో ఎండిపోయిన పొలాలకు ట్యాంకర్లతో నీళ్లు సరఫరా చేస్తున్న రైతుల పొలాలను సందర్శించి ప్రధాని మోదీ రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను తెలంగాణలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని,ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు పంట నష్టపోయిన రైతులకు పరిహారం దక్కేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు ₹40,000/- నలభై వేల రూపాయల చొప్పున పరిహారం అందజేయడంతో పాటు రైతులకు సబ్సిడీపై ఎరువులు,విత్తనాలు అందజేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల మండలంలోని రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ చౌహాన్,ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ రాపర్తి ప్రదీప్ గౌడ్,కొర్ర శోభన్ నాయక్,కొర్ర సురేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

## పేపర్ వ్యాల్యుయేషన్ పూర్తయిన వెంటనే రెమ్యూనరేషన్ ఇవ్వాలి

**గత సంవత్సరం 20 శాతం కోత విధించిన**

**అమౌంట్ వెంటనే ఖాతాలో వేయాలి**

**భోజన విరామ సమయంలో వినతి పత్రం అందజేసిన సంఘ నాయకులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వాల్యుయేషన్ సంబంధించిన రెమ్యూనరేషన్ ను వ్యాల్యుయేషన్ పూర్తయిన మరుసటి రోజు ఇప్పించేలా చూడాలని డి ఐ ఈ ఓ క్యాంప్ ఆఫీసర్ రవికుమార్ వివిధ ప్రైవేట్ ఎయిడెడ్ ప్రభుత్వ లెక్చరర్స్ సంఘాల ఆధ్వర్యంలో లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి విట్టల్ మాట్లాడుతూ.. గత సంవత్సరం వాల్యుయేషన్ అనంతరం 20 శాతం కట్ చేసి మా ఖాతాలలో వేయడం జరిగిందని,ఆ డబ్బులు వస్తాయని ఇప్పటివరకు ఎదురుచూస్తున్నా ఇంకా రాలేదని అన్నారు. వెంటనే ఆ డబ్బులను మా ఖాతాలలో జమ చేసేలా చూడాలని అన్నారు. ఈ సంవత్సరం అలా జరగకుండా వాల్యుయేషన్ పూర్తి అయిన వెంటనే మొత్తం డబ్బులు వచ్చేలా చూడాలని, ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్ కు వేసవికాలంలో సాలరీ ఉండదని, పేపర్ వాల్యుయేషన్ చేయించుకున్న తర్వాత కూడా ఇలా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే ప్రైవేట్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా వెంటనే వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ. రామకృష్ణ, ఏ. విష్ణు, కె. గంగాధర్, జె. గంగాధర్, బి. భాస్కర్, పెందొటి చంద్రశేఖర్, శ్రీనివాస రాజ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# సూర్యాపేటలో కదం తొక్కిన కలం వీరులు

**జర్నలిస్టుల జోలికి వస్తే సహించేది లేదు**

**ఐఎంఏ చేసిన ప్రకటనపై జర్నలిస్టుల ఆగ్రహం**

**డాక్టర్ల వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ**

**జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు, బహిరంగ క్షమాపణ చెప్పాలి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని,అలాంటి జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించడం తగదని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టులను కించపరిచేలా (ఐఎంఏ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సోషల్ పేరుతో సోషల్ మీడియాలో ప్రెస్ నోట్ రిలీజ్ చేయడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణం లోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మధుబాబు హాస్పిటల్ పై తనిఖీలు నిర్వహించగా తమ బాధ్యతగా ఆయా పత్రికలు, టీవీ చానల్స్ వార్తను కవర్ చేశాయని, మరుసటి రోజు ఐఎంఏ పేరుతో సోషల్ మీడియాలో మీడియాను నల్ల గొర్రెలతో పోల్చడంతో పాటు మీడియా పై తస్మాత్ జాగ్రత్త అంటూ బెదిరింపు ధోరణితో ప్రకటన వెలువరించడం ఎంత రకు సమంజసం అని వారు ప్రశ్నించారు. సమాజానికి ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులను, వారి వృత్తిని ఎద్దేవా చేస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కొందరు డాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని పేద ప్రజల రక్తాన్ని జలగల్లాగా తాగుతున్నారని ఆరోపించారు. అలాంటి హాస్పిటల్ లపై పరిశోధనాత్మక వార్తలు రాస్తుంటే రాసే వారిపై నల్ల గొర్రెలతో పోల్చి భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని, డాక్టర్లు విలేకరులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న కొందరు డాక్టర్లు కావాలనే జర్నలిస్టులను బెదిరించాలనే ధోరణితో, ఐఎంఏ పేరుతో ప్రకటనలు చేయడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించారు. నల్ల గొర్రెలుగా పోల్చిన ఈ జర్నలిస్టులే నల్ల సంపాదనను నల్ల రేసు కుక్కల వల్లే పసిగట్టి పరిశోధనాత్మక వార్తలు రాసి మీ అక్రమాల బండారాన్ని, బాగోతాన్ని ప్రజలకు తెలియజేస్తామని వివరించారు. ఇలాంటి వార్తలను ప్రచురించిన వార్తాపత్రికలపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న డాక్టర్లపై జిల్లా కలెక్టర్, వైద్య అధికారుల బృందం తనిఖీలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న హాస్పిటల్ లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పలు ప్రవేట్ హాస్పిటల్ పై కార్యచరణ త్వరలో ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఐక్య క్యాలచరణ కమిటి నాయకులు చలసాని శ్రీనివాసరావు, వజ్జె వీరయ్య యాదవ్, ఐతగాని రాంబాబు గౌడ్,డాక్టర్ బంటు కృష్ణ,నాయిని శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి, చల్లా చంద్రశేఖర్, బుక్క రాంబాబు,గునగంటి సురేష్,యల్క సైదులు,ఊట్కూరి రవీందర్,రాపర్తి మహేష్,బందు శ్రీధర్,రూపా శ్రీనివాస్, సైదిరెడ్డి, ప్రవీణ్,శ్యామ్,రవి,మల్లికార్జున్,శిగ సురేష్ గౌడ్,ఫణి,నాగేందర్, యాకయ్య, సైదులు గౌడ్, మల్లేష్,రామకృష్ణ, అశోక్, సతీష్, ఉయ్యాల నరసయ్య, సుమన్, నరేష్, వెంకటేష్,చారి, రాంబాబు,శ్రావణ్,రమేష్,వెంకన్న,అజయ్,జహీర్, పాష, బాలు,ప్రభు జర్నలిస్టుల ఐక్య కార్యచరణ సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-03-2024



## జర్నలిస్టును పరామర్శించిన మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్టు ఎన్నా వార్ ప్రభానంద్ తండ్రి ఏన్నావర్ విజయ్ కుమార్ స్వర్గస్తులు కావడంతో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టును తో పాటు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. విజయ్ కుమార్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఏదైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, కిష్టాపూర్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ జెట్టి, నాయకులు బాన్సువాడ సాయిలు, అంజయ్య, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల గడువు పొడగింపు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు తేదీ పొడిగిం చడం జరిగిందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి తెలిపారు. గురుకుల పాఠశాల లో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిపోయిన బ్యాక్ లాగ్ సీట్ల కోసం విద్యార్థులు ఈనెల 30 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు .

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### సుమారుగా నాలుగు లక్షల విలువైన ఆస్తి నష్టం

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇల్లు దగ్ధమై సుమారుగా 4 లక్షల విలువైన ఇంట్లో ఉన్న వస్తువులు కాలిబూడిదైన సంఘటన జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు గోళ్ళ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మహేందర్ పింఛన్ కోసం పోస్ట్ ఆఫీస్ కి వెళ్ళగా మధ్యాహ్న సమయంలో అకస్మాత్తుగా ఒక్కసారిగా ఇంట్లో విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో స్థానికులు ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేయడంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు.అప్పటి వరకు మంటలను ఆర్పేందుకు స్థానికులు కొంత ప్రయత్నం చేశారు. ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ ను బయటకి తీసివేయడంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు. బాధితుడు ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతున్నాడు.



## ఘనంగా గ్లోబల్ స్టార్ట్ రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలు..

### ముఖ్య అతిది గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..

### రక్తదాన శిబిరం అన్నదాన కార్యక్రమం జరుపుకున్న మెగా అభిమానులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గ్లోబల్ స్టార్ట్ రామ్ చరణ్ 39వ పుట్టినరోజు సందర్భంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో రక్తదాన శిబిరం అన్నదాన కార్యక్రమం జరుపుకున్న మెగా అభిమానులు... మెగా స్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా నేడు శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో అఖిల భారత రామ్ చరణ్ యువత అరవింద్ చెర్రీ, సందీప్ ధనపాల, ఆధ్వర్యంలో రక్త దానమ, అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమమును మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువకులు రక్తదానం చేయడం అంటే ప్రాణం దానం చేయడమేని, నేటి యువత మానవతా దృక్పధంతో సమాజంలో ఇలాంటి కార్యక్రమంలో నిర్వర్తించడము పాల్గొనడం గర్వించదగ్గ విషయమని . ప్రజల ప్రాణాలు కాపాడుకోవడం కొరకై రక్త దానము అనే విధానాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చిన మెగాస్టార్ చిరంజీవి కి , చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న మెగా



అభిమానులను ప్రోత్సహిస్తున్న మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ రాంబాబు, భుట్టో రాంబాబు, కొల్లా శంకర్,పి.సుభాష్, షణ్ముఖ, నూతి రాంబాబు, పులగం సుబ్బు, మధుసూధన్ రెడ్డి, సుధాకర్, నవీన్, అంజి, మెగా అభిమానులు పాల్గొన్నారు...

# రాచకొండ తండా బిజెపి బూత్ కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం మండల పరిధి రాచకొండ తండాలో భారతీయ జనతా పార్టీ బూత్ 75 వ,బూత్ కమిటీ సమావేశం శక్తి కేంద్రం ఇంచార్జి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ చౌహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ రాపర్తి ప్రదీప్ గౌడ్, పాల్గొన్నారు. మండల అధ్యక్షులు రాజు గౌడ్, మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా చేయడం కోసం మన మండలంలోని పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయి లో పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించి మోడీ గారికి మద్దతుగా పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదిని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం బూత్ అధ్యక్షులుగా కరెంటోత్ కిరణ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నరు. ప్రధాన కార్యదర్శి, కాట్రోత్ సుమన్ ఉపాధ్యక్షులుగా కాట్రోత్ రాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా కరంటోత్ వినోద్‌ను



నియమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలో మీన గార్డెన్స్‌లో నసురుల్లాబాద్ మండల నాచుపల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల సుధారాణి - శంకర్‌ల కుమారుడు వంశీకృష్ణ వివాహానికి హాజరై నూతన వధూ వరులు వంశీకృష్ణ - పూజ లకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎన్ డి సిసిబి చైర్మన్, బారా స పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి పోచారం భాస్కర్ రెడ్డిఈ వివాహ వేడుకలో బాన్సువాడ పట్టణ , నసురుల్లాబాద్ మండల నాయకులు, ప్రజాప్రతినిదులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

## కార్మిక శాఖలో రెగ్యులర్ ఆఫీసర్‌ను నియమించండి : దుబాస్ రాములు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ లేబర్ ఆఫీస్ ముందు తెలంగాణ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ షేక్ దావూద్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ బాన్సువాడ కార్మిక శాఖకు రెగ్యులర్ ఏ ఎల్ ఓ ను నియమించాలని ఆయన తెలిపారు. ఇటీవల ఇన్చార్జి ఏ ఎల్ ఓ గా పనిచేసే బదిలీపై వెళ్లి 12 రోజులు గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయి ఏ ఎల్ ఓ ను నియమించకపోవడం వలన భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే రెగ్యులర్ ఆఫీసర్ను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే లేబర్ కార్డులో చిన్న చిన్న సమస్యల పరిష్కారం కు హైదరాబాదు వెల్ఫేర్ బోర్డు కు కాకుండా స్థానిక ఏ ఎల్ ఓ గారికి ఆప్షన్ ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ ధర్నాలో శంకర్, కిష్టయ్య, లక్ష్మణ్, బాల్రాజ్, పోచవ్వ, విజయలక్ష్మి ,తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో 5కే రన్ ర్యాలీ నిర్వహించిన ఆర్డిఓ రమేష్ రాథోడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




ఓటర్లకు ఓటు హక్కు ప్రాముఖ్యత కొరకు బుధవారం బాన్సువాడ పట్టణంలో ఆర్డిఓ రమేష్ రాథోడ్ 5కే రన్ ర్యాలీ నిర్వహించగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నందుకు రాజకీయ నాయకులు ఉద్యోగులు తరలివచ్చి 5కే రన్ ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటర్లకు అవగాహన కల్పించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 5కే రన్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఓటు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఓటరు తమకు నచ్చిన నాయకుని ఎన్నుకునేందుకు ఏ లాంటి ప్రవలోభాలకు లోన్ కాకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఓటర్ల చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ తాసిల్దార్ వరప్రసాద్ తోపాటు స్థానిక రాజకీయ నాయకులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## 100 కోట్లకు ఎంపి స్థానాన్ని అమ్ముకున్న బిఆర్ఎస్ పార్టీ

### బిజెపి పార్టీరఘునందన్ రావు ఆరోపణ



టైమ్స్ అఫ్ వార్త - మెదక్

మెదక్ పార్లమెంట్ స్థానాన్ని 100 కోట్లకు బి ఆర్ఎస్ పార్టీ అమ్ముకుందని బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఆరోపించారు కంది లోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా పై మాజీ మంత్రి హరీష్ రావు పెత్తనం చేయడం సరి కాదని రఘునందన్ రావు ఆరోపించారు. దమ్ముంటే సొంత జిల్లా కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించారు ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## చింత చెట్టు పై నుంచి పడి రైతు మృత్తి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్త కాపు నరేందర్ రెడ్డి వయసు 53 చింతకాయలు తెంపేందుకు చెట్టు ఎక్కాడు. ఈ సందర్భంలో ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కింద పడి మృతి చెందాడు నరేందర్ రెడ్డి ఇంకా ఇంటికి రాకపోవడంతో చెట్టు వద్దకు వెళ్లి చూడగా చెట్టుపై నుంచి పడి చనిపోయినట్లుగా కుటుంబీకులు గుర్తించారు. కుటుంబీకుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 24 గంటల పాటు కరెంటు సరఫరా చేయా లని రైతుల డిమాండ్ చేశారు. ఈ విషయంలో విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించాలని రైతులు సూచించారు. చేతికి వచ్చే పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
28-03-2024


# నిజామాబాదులో యాంకర్ శ్రీముఖి సందడి

**మొబైల్ షాప్ ప్రారంభోత్సవంలో లోకల్ సెలబ్రెటీ స్పెషల్ ఎట్రాక్షన్**

**పుట్టి పెరిగిన ఊరిలో ఇలా ప్రారంభోత్సవం చేయడం అదృష్టంగా భావిస్తున్నా**

**శ్రీముఖితో ఇందూరు ప్రజల సెల్ఫీ హంగామా**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రముఖ బుల్లితెర ఫేమ్ యాంకర్ శ్రీముఖి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సందడి చేసింది. తాను ఇక్కడే పుట్టి పెరిగి సెలబ్రిటీగా ఎదిగిన తనను ఆదరిస్తున్న అభిమానులకు ముందుగా అభివాదం చేశారు. నిజామాబాద్ నగరంలోని సెల్ బే సెల్ ఫోన్ స్టోర్ ను మన ప్రారంభోత్సవం చేశారు. నిజామాబాద్ ఐ లవ్ యూ అంటూ శ్రీముఖీ అభిమానులను అందరినీ ఆకట్టుకున్నారు. నిజామాబాద్ నగరంలోని మున్సిపల్ కాంపెక్స్ లో ఏర్పాటు చేసిన సెల్ బే మొబైల్ షాప్ స్టోర్ ను శ్రీముఖీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమానులతో సెల్ఫీలు దిగుతూ హంగామా చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిజామాబాద్ అంటే నాకు చాలా ఇష్టం అని, నేను పుట్టి పెరిగింది ఇక్కడే అని, చదువుకున్నది ఇక్కడే నని, అరోమాలో బిర్యానీ ఇష్టమని నిజామాబాద్ కు రావడం అందరినీ కలుసుకోవడం చాలా చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. వివిధ ప్రాంతాల్లో ఎన్నో షాపింగ్ మాల్స్, సెల్ బే షో రూం లను ఓపెన్ చేసినప్పటికీ నిజామాబాద్ లో ఈ రోజు ప్రారంభించడం మరువలేని అనుభూతి అని అన్నారు. తెలంగాణకు చెందిన అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీ బ్రాండ్ రిటైల్ చైన్ సెల్ బే షో రూమ్ లో నిజామాబాద్ లో మొదటిసారిగా తెలంగాణలోని రెండవ టైర్ టౌన్ తన పుట్టి పెరిగిన ప్రాంతంలో ప్రారంభించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. షోరూం ప్రారంభించేందుకు ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న యజమాన్యాన్ని అభినందించారు. ఈ షోరూంలో మొబైల్ హ్యాండ్సెట్స్, ఉపకరణాలు, స్మార్ట్ వాచ్ లు, స్మార్ట్ టీవీ, లాప్ ప్టాప్ లు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల అన్ని అవసరాలకు ఈ షోరూంలో అందుబాటులో ఉంచడం పట్ల వినియోధాలు దీనిని ఆదరించాలన్నారు. ఈ షో రూమ్ లో ప్రారంభ ఆఫర్లు ఎన్నో కలిగి ఉన్నాయని, నిజామాబాద్ జిల్లా చుట్టుపక్కల వారి కోసం బ్రాండెడ్ నెక్ బ్రాండ్ కేవలం 99 రూపాయలకే మొదటి మూడు వేల కస్టమర్లకు, ఆండ్రాయిడ్ టీవీ ప్రారంభ ధర రూ. 7,999లు, కొన్ని ప్రత్యేక బ్రాండ్ టీవీలలో ఊఫర్ ఉచితంగా లభిస్తుంది అన్నారు. రూ. 5,999 లకే ఆండ్రాయిడ్ హ్యాండ్ సెట్ లభించనుందని, ప్రతి ఒక్కరి డ్రీమ్ ఐఫోన్ నెలవారి ఈఎంఐ రూ. 2705 లలో పొందవచ్చునని నిర్వాహకులు వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు మాట్లాడుతూ.. అత్యుత్తమ ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అందించడంలో సెల్ బే ఎల్లప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. ఇది తన వినియోగదారులకు అమ్మకాల తర్వాత ఉత్తమ సేవలను కూడా అందిస్తుందని కస్టమర్లు మొబైల్ హ్యాండ్సెట్‌లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి ఫైనాన్స్ ఆప్షన్‌లను పొందవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్ట్రాటజీ ప్లానింగ్ డైరెక్టర్ సుహాస్, మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్, సెల్ బే టీమ్ సభ్యులు, బ్రాండ్స్ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌కు జిల్లా క్రీడాకారులు

**రాష్ట్ర జట్టులో ఆరుగురు బాలికలు, నలుగురు బాలురు**

**అభినందించిన అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, గంగమోహన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి. ప్రభాకర్ రెడ్డి, మరకంటి గంగ మోహన్ తెలిపారు. ఈనెల 14 నుంచి 16 వరకు అదిలాబాద్ జిల్లాలో జరిగిన బాలికల రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో జిల్లా జట్టు అద్భుత ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలిచారు. అదేవిధంగా ఈనెల 23 నుంచి 24 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన బాలుర రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో బాల బాలికల జట్లు ఛాంపియన్షిప్ సాధించు ప్రథమ స్థానం సొంతం చేసుకుంది. దీంతో బాల బాలికల విభాగంలో అద్భుత ప్రతిభ ప్రదర్శించిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. దీంతో వీరు జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. అనంతరం జాతీయస్థాయికి ఎంపికైన జిల్లా క్రీడాకారుల జాబితాను అసోసియేషన్ బాధ్యతలు వెల్లడించారు.

**బాలికల జట్టులో..**

కె. సోనీ (ఏకలవ్య ట్రైబల్ పాఠశాల ఇందల్వాయి), ఎం. గంగోత్రి, డి. లిఖిత, బి. నిశిత (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), కే. సౌజన్య (సాంఘిక సంక్షేమ పాఠశాల ఆర్మూర్), కే. సంహిత (సాంఘిక సంక్షేమ పాఠశాల ధర్మారం).

**బాలుర జట్టులో...**

బి. చందు (సాంఘిక గురుకుల పాఠశాల బోధన్),ఆర్. నితిన్ (సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బోధన్), కే. జస్వంత్ (సాఫ్ట్ బాల్ అకాడమీ ఆర్మూర్), ఎం. నితిన్ (జెడ్పిహెచ్ఎస్ చిమనపల్లి) ఉన్నారు. వీరు ఈనెల 29 నుంచి ఏప్రిల్ 1 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని చత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఔరంగాబాద్ లో జరగనున్న జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలబడడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్, జిల్లా కోచ్ ఇట్యాల నరేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు పవన్ పాల్గొన్నారు.

# జె ఎన్ టి యూ లో ఫ్రీ మెగా హెల్త్ క్యాంపు..

**హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి**

**ఆరోగ్యమే మహా భాగ్యం : పిఆర్ఓ డాక్టర్ ప్రసన్న..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జెఎన్‌టియూ యూనివర్సిటీ లో రెండు రోజులు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎన్ శోభా రాణి, డాక్టర్ ఎమ్ పద్మావతి ఆధ్వర్యంలో యూనివర్సిటీ క్యాంపస్ హెల్త్ సెంటర్ డాక్టర్స్ పర్యవేక్షణ లో జె ఎన్ టి యూ యూనివర్సిటీ లోని ఉద్యోగస్తులు విద్యార్థులు, క్యాంపస్ లో నివాసం ఉండే గృహిణి లు, హాస్టల్ లో పని చేసే పలువురు ఉద్యోగస్తులు జె ఎన్ టి యూ పరిసరాల ల్లో నివాసం ఉండే ప్రజలు, పిల్లలు పెద్దలు పెద్దఎత్తున ఫ్రీ మెడికల్ క్యాంపు కు వారి ఆరోగ్యం పరీక్ష చేయించుకునే నిమిత్తం రావడం జరిగింది. మెగా హెల్త్ చెకప్ ను యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి ప్రారంభం చేస్తూ మనకు ఎంత సంపద ఉన్న అనుభవించడానికి ఆరోగ్యం చాలా అవసరం, ఆరోగ్యం సరిగ్గా లేక పోతే మనం ఏమి చేయలేము, కాబట్టి ముందు జాగ్రత్త గా మనం ఆరోగ్యం విషయం లో చాలా జాగ్రత్త వహించి, మానసికంగా ఎలాంటి వత్తిడికి గురి కాకుండా మన ఆరోగ్యం ను మనమే కాపాడు కోవాలి. సమస్య చిన్నది గా ఉన్నప్పుడే అనుభవం గల డాక్టర్స్ ను సంప్రదించి వారు చెప్పిన సలహాలు సూచనలు పాటించాలి. అప్పుడు మాత్రమే మనం మన లను కాపాడు కోగలం.యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్స్ ఇరువురు కూడ అపోలో లాంటి పెద్ద ఆసుపత్రి వారిని సంప్రదించి ఇక్కడ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం లో వారి కృషి ని అభినందనలు తెలుపుతున్నానన్నారు. క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కరోనా వచ్చి తగ్గిన తర్వాత కరోనా టైమ్ లో చిన్న, పెద్ద, పేద, ధనిక అనే బేధం లేకుండా అందరూ కూడ నేడు ఆరోగ్యం మీద చాలా శ్రద్ధ చూపుతున్నారు ఇది చాలా మంచి పరిణామం, ఆరోగ్యం గా ఉంటేనే మనం మన లక్ష్యంను సాదించగలం. యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శోభా రాణి కాలేజ్ , ఎన్ ఎస్ ఎస్ కోర్డినేటర్ డాక్టర్ ఏం పద్మావతి , ఈ హెల్త్ క్యాప్ రెండు రోజులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.కంటి పరీక్షలు పంటి పరీక్షలు ఈసీజీ, కాన్సర్ పరీక్షలు పలు రక్త పరీక్షలు షుగర్ టెస్ట్ గుండె కు సంబంధించిన పరీక్షలు, నిర్వహించడం, జరుగుతుంది అని పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న తెలియ చేశారు. యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్రావు ఎన్ ఎస్ ఎస్ వారి సేవలు అభినందనలు తెలియ చేస్తూ పలువురు కంటి పరీక్షలు చేయించు కున్నారు.

# పెళ్లి బృందం ట్రాక్టర్ బోల్తా.. ముగ్గురు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - పాపన్నపేట మెదక్



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పోచారం గ్రామానికి చెందిన పెళ్లి బృందం జోగిపేట లో నుంచి పెండ్లి కూతుర్ని తీసుకురావడానికి వెళ్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది ఈ ట్రాక్టర్ సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని అంసన్పల్లి వద్ద ట్రాక్టర్ బోల్తా పడ్డది ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా సుమారు 20 మందికి పైగా గాయపడ్డారు క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు

# చల్మెడ గేటు వద్ద కారు -బైకూ డీ ఇద్దరికీ గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్ మెదక్





మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గేటు వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేగుంట నుంచి సిద్దిపేటకు వివాహ కార్యక్రమానికి వెళ్తున్న ఒక కారు ఎదురుగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్పందించిన స్థానికులు ప్రభుత్వ 108 వానకి సమాచారం అందించి 108 వాహనంలో రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సమాచారం అందుకున్న నిజం పేట మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నారు.

# మెదక్ ఎమ్మెల్యే సహకారంతో పుస్తె మట్టెలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సాకారంతో ఎంఎస్ఎస్ఓ సంస్థ ఆధ్వర్యంలో మిర్జాపల్లి గ్రామంలో కవితా రాజయ్య కూతురు పెళ్లికి పుస్తె మట్టెలు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోతరాజు మనోజ్ కుమార్, జనార్ధన్, సంజీవులు, సందీప్, మహేష్ గౌడ్, శ్రీనివాస్ రాములు, మహేష్,కిరణ్ సత్యనారాయణ, నరసింహులు,చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలు కోసం జిల్లా వ్యాప్తంగా 410 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లాలో కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పౌరసరపారాల సంఘం డిఎం హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి ప్రాంతాన్ని పరిశీలించిన...

**ఎన్నికల అధికారి శ్రీనివాస్.**

టైమ్స్ ఆప్ వార్త - బిచ్కుంద



మద్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఎన్నికల సామాగ్రి (ఎమ్స్) భద్రపరిచే ప్రాంతాన్ని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనీ (జుక్కల్ నియోజకవర్గ) అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఎన్నికల సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేసే ప్రాంత పరిసరాలను పరిశీలించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతొ సమావేశంలో పాల్గొన్నారు. అధికారి వెంట తహసీల్దార్ ఎండి ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల చెక్ డ్యామ్ వద్ద విషాద ఘటన నీట మునిగి వ్యక్తి మృతి




టైమ్స్ ఆఫ్ వార్త - పాపన్నపేట మెదక్

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కేంద్రంలోని ఏడు పాయల వద్ద చెక్ డ్యామ్ లో ముని వ్యక్తి మృతి చెందాడు. పాపన్నపేట ఎస్సై కథనం ప్రకారం ఎల్లారెడ్డి మండలానికి చెందిన సిద్ధ రాములు వయసు 31 సం వత్సరాలు వనదుర్గమ్మ దర్శనానికి వచ్చి చెక్ డ్యామ్ లో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం మెదక్ ప్రభుత్వ ఆస్పటల్కూ తరలించారు.

# మెదక్ జిల్లా కేంద్రంలో బైక్ పై ఓటరు అవగాహన ర్యాలీ

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ పట్టణ కేంద్రంలో ఓటర్ అవగాహన ర్యాలీలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు కలెక్టరేట్ వద్ద డిఆర్డిఓ శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. బైకు ర్యాలీ కలెక్టరేట్ నుంచి హౌసింగ్ బోర్డ్,బోధన్ చౌరస్తా, బస్టాండ్ పోలీస్ స్టేషన్ నుంచి రాందాస్ చౌరస్తా తిరిగి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు జెడ్పీ సీఈఓ ఎల్లయ్య బి డబ్ల్యూఓ బ్రహ్మాజీ రాజిరెడ్డి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
28-03-2024



# పొలాలకు ట్యాంకర్లతో నీరందిస్తున్న రాచకొండ రైతులు

### పరిశీలించిన బిజెపి మండల అధ్యక్షుడు సుర్విరాజు గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం**

సంస్థాన్ నారాయణపురం కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు జరిగితే వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు మేలు జరిగేదని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సుర్విరాజు గౌడ్ అన్నారు. బుధవారం మండలం లోని కడీల బాయి తండాలో ఎండిపోయిన పొలాలకు ట్యాంకర్ల తో నీళ్లు సరఫరా చేస్తున్న రైతుల పొలాలను సందర్శించి ప్రధాని మోదీ రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను తెలంగాణలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని,ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు పంట నష్టపోయిన రైతులకు పరిహారం దక్కేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40,000 వేల రూపాయల చొప్పున పరిహారం అందజేయడంతో పాటు రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మండలంలోని రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ చౌహాన్,ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ రాపర్తి ప్రదీప్ గౌడ్,కొర్ర శోభన్ నాయక్,కొర్ర సురేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు



## ప్రజావాణి ఫిర్యాదులపై డిఎల్పిఓ విచారణ..

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**





తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎడపల్లికి చెందిన కొందరు వ్యక్తులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో బుధవారం బోధన్ డిఎల్పిఓ సాయి బాబా విచారణ చేపట్టారు. ఈమేరకు ఎడపల్లి మండల కేంద్రనికి చెందిన చంద్రకాంత్ రెడ్డి అనే వ్యక్తి తన ఇంటివద్ద కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని, రోడ్డును కబ్జా చేసారని డిపిఓకు పిర్యాదు చేసారు.దీనిపై బోధన్ డిఎల్పిఓ సాయిబాబా ఎంపీఓ సుభాష్ చంద్రబోస్ తో కలిసి విచారణ చేపట్టారు.అలాగే సాటాపూర్ గేటు వద్ద నెల్లి రాజు అనే వ్యక్తికి చెందిన బంధువుల స్థలాన్ని కబ్జాచేసారని ఫిర్యాదుతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు.ఇరువర్గాల వాదనలు,స్థానికుల తెలిపిన సమాచారం నమోదు చేసుకొని డిపిఓకు అందజేయనున్నట్లు డిఎల్పిఓ సాయిబాబా తెలిపారు.ఈకార్యక్రమంలో సెక్రెటరీలు నాగరాజు, రాజేశ్వర్, పిర్యాదుదారులు తదితరులు ఉన్నారు.

## దుర్గమాతా ఆలయ పునఃనిర్మాణ పనులను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

### దేవాలయాలు మానసిక ప్రశాంతత కు నిలయాలు...

**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని రాజు కాలనీ లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం, దుర్గమాతా ఆలయ పునః నిర్మాణ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రసన్న ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంత నిలయాలని అన్నారు. ఆలయానికి తన వంతు సహకారం అందిస్తాని తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, డివిజన్ కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటసేనా రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు శివరంజని, సూర్య ప్రకాష్ రెడ్డి, చంద్రప్రకాశ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...



## కాంగ్రెస్‌లో భారీ గా చేరిన కెపిహెచ్ బి డివిజన్ మహిళలు..

### పార్లమెంట్ ఎన్నికల్లో సునీతా మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి : బండి రమేష్..



**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గంలోని కె పి హెచ్ బి కి చెందిన ఎస్ ఎల్ ఎఫ్ లీడర్ సుందరి తన అనుచరులు 30మందితో కాంగ్రెస్ నాయకురాలు రజిత అద్వర్యంలో బాలానగర్ పార్టీ కార్యాలయంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి స్వాగతం పలుకుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనకు ఆకార్షితులై పార్టీలో చేరిన మహిళలకు మరోసారి స్వాగతం పలుకుతున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు...

## అఖిలభారత రాంచరణ్ యువత ఆధ్వర్యంలో రక్తదాన శిభీరం.



### ముఖ్య అతిథిగా పాల్గొని మేఘా అభిమానులకు శుభాకాంక్షలు తెలియ జేసిన జీవిఆర్...

**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి**

శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సౌజన్యంతో మెగాస్టార్ చిరంజీవి తనయుడు రాంచరణ్ పుట్టినరోజు సందర్భంగా కె పి హెచ్ బి లోని పోచమ్మ ఆలయం వద్ద అఖిలభారత రాంచరణ్ యువత, ఆధ్వర్యంలో సందీప్ ధనపాల అరవింద్ చెర్రీ ఏర్పాటు చేసిన రక్తదాన శిభీరానికి హాజరై రాంచరణ్ అభిమానులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతు రక్తదాతలను అభినందించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జీవిఆర్ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు, రాంబాబు, గంధం రాజు, బచ్చు మళ్ళీ, రవికాంత్, శాక అనిల్, గెంటే నర్సింహా, గజ్జెల శివ, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.,

## విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి అయిన టువంటి నడిపొల్ల అనిష్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో పిల్లలకు పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోపికృష్ణ, ఉపాధ్యాయురాలు సంగీత, సంధ్య, రాజేందర్ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



## బిచ్కుంద బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రకాష్ పటేల్

**టైమ్స్ ఆప్ వార్త – బిచ్కుంద**



బిచ్కుంద బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రకాష్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ శ్రీనివాస్, కోశాధికారిగా టి,విటల్, సభ్యులుగా లక్ష్మణరావు, పురుషోత్తం అగ్రవాల్, శంకర్రావు పటేల్, మహమ్మద్, రవి పటేల్, విట్టల్ రావు, శివాజి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధ్యక్షులు ప్రకాష్ పటేల్ తెలిపారు. అధ్యక్షులు ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## లింగంపల్లి కాంగ్రెస్ అధ్యక్షునిగా చిన్న బీర లింగారావు

**టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్**



సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చిన్న బీర లింగారావును మండల అధ్యక్షులు జూకంటి సంగారెడ్డి జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి యూత్ ప్రెసిడెంట్ అన్వేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వై.మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎం. నంద, కార్యదర్శి ఎన్. పురుషోత్తం, కోశాధికారి పి. చందర్రావు, యూత్ అధ్యక్షులు కె. భాస్కర్, ఉపాధ్యక్షులు సిహెచ్. సంజీవ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్. యోగేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎం నవీన్, బీసీ అధ్యక్షులు భాస్కరరావు, ఎస్సీ అధ్యక్షులు జి నర్సయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి**



పవిత్రమైన రంజాన్ మాసంలో ఎంతో నియమ నిష్ఠలతో పాటించే ఉపవాస దీక్షలో భాగంగా మార్తాండ నగరలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపల్ యాదవ్, ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది. రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనేపల్లి సాంబశివరావు,ఎం.డి బషీ రుద్దీన్,ఎం.డి గౌసుద్దీన్,ఎం.డి నజరుద్దీన్,ఎం.డి ఫిరోజ్,షేక్ చంద్ పాషా,సయ్యద్ నవాజ్ అలీ, రషీద్, ఎం.డి ఫాయిామ్,జానీ,గోపాల్ నాయక్,ఎం.డి ఇబ్రహీం,తదితరులు పాల్గొన్నారు..

## విజయవంతమైన దివ్యాంగుల వైద్య శిబిరం

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామం లోని హై స్కూల్ ప్రాంగణంలో గల దివ్యాంగ బాలబాలికల భవితా కేంద్రంలో శారీరక మానసిక దివ్యాంగులకువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ఫిజియోథెరపీ వైద్యురాలు జీ వసంత, భవితా కేంద్రం నిర్వాహకులు కే.ఎస్. కృష్ణారావు, భూక్య దశిలీ, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగబాల బాలికలు వారి తల్లిదండ్రుల తో హాజరయ్యారు. ఇద్దరు శారీరక దివ్యాంగులను తిరుపతి బర్డ్ హాస్పటల్కు, ఇద్దరు మానసిక దివ్యాంగ చిన్నారులను జాతీయ మానసిక వికలాంగుల సంస్థ సికింద్రాబాద్కు వైద్య పరీక్షల నిమిత్తం అప్పాయింట్ మెంట్ తీసుకోవడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన శంకర్ కుటుంబం నిరుపేద కావడంతో గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు భూమని ప్రసాద్ తనవంతుగా 25 కేజీల బియ్యంతో పాటు నిత్య అవసరం సరుకులను అందజేశారు. పేద కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని రక్షించిన హెూం గార్డ్ రవి

### రవిని అభినందించిన అధికారులు, ప్రజలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ అండర్ బ్రిడ్జ్ ప్రాంతంలో ట్రాఫిక్ విధులను వై.రవి (హెూంగార్డ్ మట్టేవాడ) నిర్వహిస్తున్న క్రమంలో బుదవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి ట్రైన్ కింద పడి చనిపోవడానికి వెళుతున్న క్రమంలో అక్కడే ఉన్న వ్యక్తులు చూసి ఎవరో చనిపోతున్నారని పెద్దగా కేకలు వేయడంతో హెూం గార్డ్ రవి హుటాహుటిన వెళ్లి, చనిపోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని కాపాడేందుకు తన ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా యువకుడిని హుటాహుటిన ప్రక్కకు తీసుకొచ్చి అతని ప్రాణాల్ని కాపాడారు. అనంతరం వ్యక్తి వివరాలు తెలుసుకోగా, హితోవ సోను(24) తండ్రి పేరు పప్పు ఉత్తరాఖండ్ నివాసినని, ఇక్కడ పెయింటర్ వర్క్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నానని, జీవితం మీద విరక్తి చెంది చనిపోవాలనుకున్నానని తెలిపాడు. యువకుని ప్రాణాలను కాపాడిన రవిని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీధర్, ప్రజలు, పలువురు అభినందించారు.

## రేవంత్ ఓ లీకు వీరుడు

(మొదటి పేజీ తరువాయి)..



ఆ పార్టీకి ప్రజలు ఎందుకు ఓట్లేయాలంటూ నిలదీశారు. కార్పొరేట్లకు రూ.14.50 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిన మోడీ, రైతుల రుణాల గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. అలాంటి బీజేపీలో ఉన్న ఈటల రైతు రుణమాఫీ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు.

### బీఆర్ఎస్‌కు రంజిత్ రెడ్డి ద్రోహం

బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం ద్వారా చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్ఎస్‌కు ద్రోహం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమయ్యారు. బీఆర్ఎస్ నుంచి గెలిపించుకున్నాకే రంజిత్ రెడ్డి ఎవరో ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయను అని పార్టీ ముందు అశక్తతను వ్యక్త్యం చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటాను అని చెప్పిన రంజిత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు పార్టీ వీడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎదురైన ఫలితమే రంజిత్ రెడ్డికి చవి చూస్తారని హెచ్చరించారు. ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డిల మనసులు కలిసినంత మాత్రాన, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతారనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ సొంతంగా అభ్యర్థిని నిలబెట్టలేదనీ, ఆయా స్థానాల్లో ఆ పార్టీ గెలవడం అసాధ్యమన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో 13వ తేదీన కేసీఆర్ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న మంచి మనిషి అని తెలిపారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా అడ్వకేట్ సహదేవ్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ భవన్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పౌల్, పిసిసి అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి హాజరై, వరంగల్ జిల్లాలో అధికార ప్రతినిధులను నియమించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన అంబేద్కర్ వాది అడ్వకేట్ బర్ల సహదేవ్ ను వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా సహదేవ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ వాదాన్ని ముందుకు తీసుకెళ్లి, అంబేద్కర్ సంఘాలలో క్రియాశీలక పాత్ర పోషించి, మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొన్నందుకు తనకు కాంగ్రెస్ పార్టీ సముచితమైన స్థానం కల్పించినందుకు ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పౌల్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, పిసిసి అధికార ప్రతినిధి కత్తి వెంకట స్వామికి, జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపట్ల నమ్మకంతో పార్టీ తనకు ఇచ్చిన పదవీకి అంకితభావంతో పనిచేస్తూ, నియోజకవర్గ మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తను అంకితభావంతో పనిచేస్తూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

# హైకోర్టుల్లోనూ సౌకర్యాల కొరత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజలకు న్యాయం మరింత చేరువ కావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ఆకాంక్షించారు. ఆ విధంగా మార్పులు జ రుగాలని అభిప్రాయపడ్డారు. బ్రిటీష్ కా లంలో కోర్టులు సార్వభౌమత్వాన్ని కలిగి ఉండేవని, మారిన కాలంతో పాటు కోర్టు ల్లోనూ మార్పులు వస్తున్నాయని కీలక వ్యా ఖ్యలు చేశారు. రాజేంద్రనగర్‌లో తెలంగా ణ నూతన హైకోర్టు భవన నిర్మాణానికి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆ యన మాట్లాడారు. దేశంలో యువత సం ఖ్య చాలా ఎక్కువగా ఉందన్నారు. యువత వేగంగా మార్పులు కోరుకుంటోందని వెల్లడించారు. సత్వర న్యాయం కోసం యువత తాపత్రయ పడుతోం దన్నారు. కొందరికే కాకుం డా సమాజంలో అన్ని వర్గాలకు కో ర్టులు చేరువ కావాలని అభిప్రాయ పడ్డా రు. న్యాయవ్యవస్థల విలువలు పెంపొం దించేలా సీనియర్లు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ‘కింది కోర్టుల్లోనే కాదు, హైకోర్టులోనూ మౌలిక సౌకర్యాల కొరత ఉంది. కొత్త హైకోర్టు కోసం చొరవ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు సీజెను అభినందిస్తున్నా. నూతన భవనంలో స్త్రీలు, దివ్యాంగులు వంటి విభిన్న వర్గాలకు సౌకర్యాలుండాలి. న్యాయ వ్యవస్థ విలువలు పెంపొందించేలా సీనియర్లు కృషి చేయాలి. సాంకేతిక యుగంలో కోర్టు కార్యకలాపాలకు ఇంటర్నెట్‌ను వినియోగిం చుకోవాలి. ఇటీవల ఇకోర్టు పథకంలో భాగంగా పలు చోట్ల ఇసేవా కేంద్రాలు ఏర్పాటయ్యా’యని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ పి.ఎస్.నర్సింహా, జస్టిస్ పి.వి.సంజయ్ కుమార్, హైకోర్టు సిజె జస్టిస్ అలోక్ అరాధే పలువురు న్యాయమూర్తులు, న్యాయ వాదులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో నయా రికార్డు.. ఐపీఎల్ చరిత్రలో నయా రికార్డు

### 11 ఏండ్ల ఆర్‌సీబీ రికార్డు బద్దలు

### ఎస్‌ఆర్‌హెచ్ 277-3

### క్లాసెన్, అభిషేక్, హెడ్ వీరవిహారం పోరాడి ఓడిన ముంబై

హైదరాబాద్ : ఐపీఎల్‌లో మరో చిరస్మరణీయ పోరు అభిమానులను కట్టిపడేసింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో సాగిన పరుగుల విధ్వంసకాండలో హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత క్లాసెన్(34 బంతుల్లో 80 నాటౌట్, 4ఫోర్లు, 7సిక్సులు), అభిషేక్‌శర్మ(23 బంతుల్లో 63, 3ఫోర్లు, 7 సిక్సులు), ట్రావిస్ హెడ్(24 బంతుల్లో 63, 9ఫోర్లు, 3సిక్సులు) అర్ధసెంచరీలతో హైదరాబాద్ 20 ఓవర్లలో 277-3 రికార్డు స్కోరు నమోదు చేసింది. 17 ఏండ్ల ఐపీఎల్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోరు. హార్దిక్, కోట్జె, చావ్లా ఒక్కో వికెట్ తీశారు. భారీ లక్ష్యఛేదనలో ముంబై 20 ఓవర్లలో 246-5 స్కోరు చేసింది. తిలక్‌వర్మ(34 బంతుల్లో 64, 2ఫోర్లు, 6సిక్సులు), టిమ్ డేవిడ్(22 బంతుల్లో 42, 2ఫోర్లు, 3సిక్సులు) రాణించారు. ఉనద్కత్(2-47), కమిన్స్(2-35) రెండేసి వికెట్లు తీశారు. అభిషేక్‌శర్మకు ‘మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్’ దక్కింది.



### ‘హెడ్’ దిమ్మతిరిగేలా..

తొలుత టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా..బౌలింగ్ ఎంచుకున్నాడు. తాను చేసింది తప్పు అని తెలుసుకునేందుకు పాండ్యాకు పెద్ద సమయం పట్టలేదు. ఈ సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్ తరఫున తొలి మ్యాచ్ బరిలోకి దిగిన హార్డ్ హిట్టర్ ట్రావిస్ హెడ్..ముంబై పాలిట విలన్‌లా మారాడు. ఎదుర్కొన్న మొదటి బంతినే ఫోర్‌గా మలిచిన హెడ్..తన దూకుడు ఏంటో చేతల్లో చూపెట్టాడు. హార్దిక్ పాండ్యా వేసిన రెండో ఓవర్ మొదటి బంతికి ఐదు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను టిమ్ డేవిడ్ జారవిడిచాడు. దీంతో లైఫ్ దక్కించుకున్న హెడ్ మళ్లీ తిరిగి చూసుకోలేదు. దక్షిణాఫ్రికా యువ బౌలర్ క్వెనా ఎంఫకా మూడో ఓవర్ నుంచి హెడ్ విధ్వంసక రచనకు తెరతీశాడు. వరుస బంతుల్లో రెండు భారీ సిక్సులు, రెండు ఫోర్లతో పరుగుల సునామీకి గేట్లు ఎత్తాడు. ఈ పరుగుల హెూరుకు బుమ్రా ఒకింత బ్రేక్‌లు వేసినా లాభం లేకపోయింది. మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్ (11) నిరాశపరిచినా.. హెడ్ బ్యాటు ఝులిపించడం ఆపలేదు. హార్దిక్ ఐదో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో ఈ హార్డ్ హిట్టర్ చెలరేగడంతో స్టేడియం మొత్తం హెూరెత్తిపోయింది. తన బ్యాటింగ్ జోరును టాప్‌గేర్‌కు మార్చిన హెడ్..గెరాల్డ్ కొట్జెను రెండు ఫోర్లు, భారీ సిక్స్‌తో అరుసుకున్నాడు. ఈ క్రమంలో 18 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు.

### అభిషేక్..ఆకాశమే హద్దుగా..

ఓ ఎండ్‌లో హెడ్ వీరవిహారం చేస్తే..మరో ఎండ్‌లో యువ బ్యాటర్ అభిషేక్‌శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అగ్నికి ఆజ్యం పోసినట్లు ముంబై బౌలర్లను చీల్చిచెండాడాడు. చావ్లాను లక్ష్యంగా చేసుకుంటూ అభిషేక్ రెండు వరుస సిక్సులతో ఎస్‌ఆర్‌హెచ్ 7వ ఓవర్లోనే 100 పరుగుల మార్క్ అందుకుంది. కోట్జె వేసిన 8వ ఓవర్లో హెడ్ క్యాచ్ ఔట్ కావడంతో రెండో వికెట్‌కు 23 బంతుల్లో 68 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. తిరిగి బౌలింగ్‌కు వచ్చిన ఎంఫకాను ఈ సారి అభిషేక్ రెండు సిక్సులు, రెండు ఫోర్లతో 16 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇలా ఒకే మ్యాచ్‌లో అభిషేక్, హెడ్ తక్కువ బంతుల్లో 50 పరుగుల మార్క్‌ను అందుకుని హైదరాబాద్ సత్తాచాటారు.

### క్లాసెన్ నాటు కొట్టుడు

హెడ్, అభిషేక్ ధనాధన్ ఇన్నింగ్స్‌ను తలదన్నుతూ క్లాసెన్..ముంబై బౌలర్లను ఉతికి ఆరేశాడు. ముఖ్యంగా ఎంఫకాను లక్ష్యంగా చేసుకున్న క్లాసెన్ కుర్చీ మడత పెట్టి కొట్టినట్లు కొట్టాడు. ఒక భారీ సిక్స్, రెండు ఫోర్లతో 18 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు. 23 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్న క్లాసెన్..ముంబైకి మరింత ప్రమాదకరంగా మారాడు. బుమ్రా 19వ ఓవర్లో 13 పరుగులకే పరిమితమైనా..షమ్స్ ములానీ ఆఖరి ఓవర్లో క్లాసెన్ రెండు కండ్లు చెదిరే సిక్సులకు తోడు ఫోర్‌తో హైదరాబాద్‌కు ఐపీఎల్‌లో రికార్డు స్కోరు కట్టబెట్టాడు. పిన్న వయస్సులో ఐపీఎల్ ఆడిన మూడో విదేశీ క్రికెటర్ క్వెన ఎంఫకా.. అతడి వయసు 17 ఏండ్ల 354 రోజులు. అఫ్గాన్ క్రికెటర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్ (17 ఏండ్ల 11 రోజులు) ఈ జాబితాలో ముందున్నాడు. ఓవరాల్‌గా ఈ లీగ్‌లో చిన్న వయసులోనే ఆడిన క్రికెటర్ ప్రయాస్ రే బర్మన్. 2019 సీజన్‌లో ఆర్సీబీ తరఫున ఆడేప్పుడు అతడి వయసు 16 ఏండ్ల 157 రోజులు. రోహిత్ శర్మకు ముంబై ఇండియన్స్ తరఫున 200వ మ్యాచ్. ఒక జట్టు తరఫున 200ం మ్యాచ్‌లు ఆడిన మూడో క్రికెటర్ రోహిత్.. కోహ్లి (ఆర్సీబీ, 239), ధోని (చెన్నై, 221)లు ముందున్నారు.

## ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్.. 277 రన్స్‌తో రికార్డు సృష్టించిన సన్‌రైజర్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ 8వ మ్యాచ్‌లో సిక్సర్ల వర్షం కురిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ చరిత్రలో రికార్డు స్కోర్ కొట్టింది. అచ్చొచ్చిన స్టేడియంలో ముంబై బౌలర్లను ఊచకోత కోస్తూ 3 వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది. దాంతో, గతంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు పేరిట ఉన్న 263 పరుగుల రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. సొంత మైదానంలో హైదరాబాద్ బ్యాటర్లంతా ఆకలిగొన్న సింహాల్లా విరుచుకుపడ్డారు. హెన్రిచ్ క్లాసెన్(80), అభిషేక్ శర్మ(63), ట్రావిస్ హెడ్(62)లు విధ్వంసం సృష్టించారు. దాంతో, మెగా టోర్నీ చరిత్రలో కొత్త అధయాన్ని హైదరాబాద్ కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఉప్పల్ స్టేడియంలో సిక్సర్ల వర్షం కురిసింది. ఐపీఎల్ మ్యాచ్ మాజాను ఆస్వాదించేందుకు స్టేడియం వెళ్లిన అభిమానులంతా బౌండరీల వానలో తడిసి ముద్దయ్యారు. సొంత ప్రేక్షకుల సమక్షంలో ఆడడం ఏమోగానీ శివాలెత్తారు. వచ్చిన వాళ్ల వచ్చినట్టు బంతిని స్టాండ్స్‌లోకి పంపారు. అరంగేట్రంలోనే ఓపెనర్ ట్రావిస్ హెడ్ (62) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ కొట్టి హైదరాబ్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066